www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్
కోనసీమ

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని దంగేరు ఆర్‌బికెలో సొసైటీ ఛైర్మన్ చిట్టూరి సుబ్రహ్మణ్యం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పచ్చి రొట్ట, పిల్లి పెసర, విత్తనాలను సర్పంచ్ కొప్పిశెట్టి వెంకట రమణ, ఎంపిటిసి సభ్యులు కొప్పిశెట్టి వెంకట రామ లక్ష్మణ లు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దారా పద్మ సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీరామ చంద్ర మూర్తి, వంశీ, సొసైటీ సిఇఒ పద్మ ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న సొసైటీ ఛైర్మన్

రైతులకు అండగా ప్రభుత్వం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
- తడిసిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రబీ సీజన్ ఈ నెల 23వ తేదీన కురిసిన అకాల వర్షం మూలంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక మండల పరిధిలో రోళ్లపాలెం గ్రామంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం రాశులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రాశుల కింది భాగంలో ధాన్యం 10 శాతం తడిసిందని మిగిలిన 90 శాతం బాగానే ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లల్లో ఉన్న ధాన్యాన్ని మెరక ప్రాంతం లేక రోడ్డు సమీపంలోకి చేర్చి బరకాలపై ఆరబెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా పాత విధానంలో కోసిన వరి పంట పనలు తడిసినందున ఆ పనలను తిరగేసి ఉప్పు ద్రావణం పిచికారి చేసి మొలకలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించేందుకు అవసరమైన గోనె సంచులు, హమాలీలు, రవాణా సదుపాయాలు ఏర్పాటు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇప్పటికే మండల స్థాయి సిబ్బంది రైతు వరి పంట క్షేత్రాలలో పర్యటిస్తూ తడిసిన ధాన్యం రాశులను పరిస్థితిని గమనించి సహాయక చర్యలు ముమ్మరం చేశారని స్పష్టం చేశారు రైతు భరోసా కేంద్రాలలో ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. నాగేశ్వరరావు, స్థానిక తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల శాఖ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మూడు రోజులు పాటు కోతలు కోయవద్దు

అమలాపురం వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాబోయే మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కోతలు చేపట్టరాదని కలెక్టర్ హిమాన్షు శుక్లా కోనసీమ జిల్లా రైతులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్య క్రమంలో అర్జీదారుల నుంచి సుమారు 180 అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం కురిసిన అకాల వర్షాలు మూలంగా కోనసీమ జిల్లాలో రైతులు పండించిన ధాన్యం కొంతమేర సాగు క్షేత్రాలలోని కళ్లాలలో తడిసిందన్నారు. జిల్లా యంత్రాంగం తడిసిన ధాన్యాన్ని రైతులకు తోడ్పాటు అందిస్తున్నదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకొని కనీస మద్దతు ధరలు పొందాలని ఆయన సూచించారు. అధికారులు తమకు అందిన ఫిర్యా దులపై తక్షణమే స్పందిస్తూ గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమ త్తంగా వ్యవహరించాలన్నారు. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన సిహెచ్. సూర్యచంద్రరావు తన రేషన్ కార్డులో సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న తమ కుమారుడు పేరు కూడా చేర్చాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందించి రేషన్ కార్డులో పేరు చేర్చడంతో పాటు ఆరోగ్యశ్రీ ద్వారా సూర్యచంద్రరావు కుమారునికి సోరియాసిస్ వ్యాధి నిర్మూలనకు పూర్తిస్థాయిలో చికిత్స లు అందిస్తారన్నారు. రామచంద్ర పురం పట్టణానికి చెందిన వికలాంగునికి మండపేటలో వెంకటరమణకు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ట్రై సైకిల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈనెల 25న ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవంలో భాగంగా ఆయా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, సిపిఒ వెంకటేశ్వర్లు, డిఎస్ఒఎ పాపారావు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.నాగేశ్వరరావు, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, మత్స్యశాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, డ్వామా పీడీ, డిపిఒ ఇంచార్జ్ మధుసూదన్ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రాన్ని గద్దె దించాలి

సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అమలాపురం నియోజకవర్గ గడియార స్తంభం సెంటర్ నుంచి సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు లు సంయుక్తంగా ప్రారంభించారు. సిపిఐ, సిపిఎం ప్రచార భేరి ఈ నెల 14 అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభించి 18 వ తేదీ వరకు క్వార్టర్ సమావేశాలు నిర్వహించారు. 22 న రాజోలు నియోజకవర్గంలో దంతులూరి జగన్నాధ రాజు నేతృత్వంలో సఖినేటిపల్లి మండలం మత విరుల స్తూపం నుంచి ప్రచార భేరి కార్యక్రమాన్ని ఉభయపార్టీలు సిపిఐ, సిపిఎం రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు లాంఛనంగా ప్రారంభించారు. సోమవారం ప్రచారం లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు మాట్లాడుతూ నిన్న తెలంగాణా రాష్ట్రంలో చేవెళ్ల సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ తాము తెలంగాణా లో అధికార లోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు ప్రకటన చేశారని అన్నారు. కేంద్రం ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్లు పై ఈ విధంగా ప్రకటన చేయడం దారుణం అని అన్నారు. అమలాపురం రూరల్ మండలం, అల్లవరం, ఉప్పల గుప్తం, అయినవిల్లి మండలాల్లో పర్యటించారు. తొలుత అమలాపురం మండలంలో కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కన్వీనర్, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఇద్దరూ ప్రారంభించారు. ఈ ప్రచార భేరి జాతా వాహనం లో వరలక్ష్మి, పీతల రామచంద్రయ్య, ఆదాప సత్యనారాయణ, నిమ్మకాయల శ్రీనివాసరావు, పి.బుళి సత్తియ్య, ఎఐవైఎఫ్ నాయకులు పనసా శ్రీను, వేమన బోగిరాజు తదితరులు నాయకత్వం వహించారు.

ప్రచార భేరిలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ నాయకులు

అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై చర్యలకు డిమాండ్

కలెక్టరేట్ వద్ద ఎస్.యానాం గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్న తాడి గోపాలకష్ణపై చట్ట పరంగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ యానం జై భీమ్ కాలనీ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం స్పందనలో వినతిపత్రం అందించారు. ఎస్.యానాం గ్రామానికి చెందిన తాడి గోపాలకష్ణ ఎస్సి, ఎస్టి ఎస్టీ ఫెడరేషన్ పేరుతో అనేక దురాగతాలకు పాల్పడుతున్నాడని ప్రజలను అధికారులను బెదిరిస్తున్నాడని కలెక్టర్ శుక్లాకు వివరించారు అభివద్ధి జరుగుతున్న పనులను అడ్డుకొని డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నాడని తెలిపారు. జై భీమ్ నగర్ కాలనీలో పంచాయతీ తీర్మానం చేసిన సిసి రోడ్డు వేయనీయకుండా అక్రమంగా దారికి అడ్డంగా ఫెన్సింగ్ వేసి ప్రశ్నించిన మహిళలపై దాడికి పాల్పడ్డా డని ఆరోపించారు. ఇతనిపై అనేకసార్లు పోలీసులకు ప్రజలు, అధికారులు, గ్రామ కార్యదర్శి సైతం ఫిర్యాదు చేస్తే అరెస్టు చేయకుండా కాలయాపన చేశారని అన్నారు. అతని నుంచి తమకు రక్షణ కావాలని కలెక్టర్ ను కోరారు. జై భీమ్ నగర్ కాలనీలో సిసి రోడ్ల నిర్మించాలని రోడ్డుకి అడ్డంగా వేసిన ఫెన్సింగ్ తొలగించాలన్నారు. కార్యక్రమంలో జై భీమ్ నగర్ కాలనీవాసులు అయితాబత్తుల నాగబాబు, నవ్వుంద్రు ఆనంద్, బడుగు యోహాను, నవ్వుంద్రు ముత్యాలు, దొమ్మటి సత్యనారాయణ, నవుండ్రు ముత్యాలు, పాము నాగభూషణం, పాము సహదేవుడు, గిడ్డి మోహన్, కళ్లి శ్రీను, నవుండ్రు శ్రీను, వరసాల సత్యనారాయణ, దేవా దాసి నాగరాజు, అయితాబత్తుల ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

26న 'రామచంద్రపురం' మండల సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 26న ఎంపిపి అంబటి భవాని అధ్యక్షత న జరుగుతుందని మండల పరిషత్ అధికారి ఎన్.సెలెట్ రాజు ఒక ప్రకటన లో తెలిపారు. మండలంలో ఎంపికైన ఉత్తమ పంచాయితీలకు మంత్రి వేణు అవార్డులు ప్రదానం చేస్తారని అన్నారు. మధ్యాహ్నం జరిగే సమా వేశానికి సర్పంచ్లు,గ్రామ కార్యదర్శు లు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

అంగన్‌వాడీ వర్కర్లకు రెండు నెలలుగా బకాయి పడ్డ వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం 'ప్రజా శక్తి'తో ఆమె మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో బతుకుతున్న అంగన్‌వాడీలకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1759 అంగన్‌వాడీ కేంద్రం ఉండగా వీటిలో 3340 మంది కార్యకర్తలు పనిచేస్తుండగా మరో 89 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీలకు మాత్రం సక్రమంగా వేతనాలు చెల్లించకపోగా ఒక వైపు ఫుడ్ కమిషనర్ వేధింపులు మరొక వైపు మెనూ ప్రకారం వండాలంటే నెలలు తరబడి బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికే 2017 నుంచి పెండింగ్ లో ఉన్న టిఎ బిల్లులు చెల్లింపులు జరగలేదని అన్నారు. తక్షణం వేతనాలు చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా మినీ అంగన్‌వాడీ వర్కర్లకు వేసవి సెలవులు మంజూరు చేయాలని అన్నారు. వేసవి నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఒంటి పూట సెలవులు ప్రభుత్వం మంజూరు చేసిం దన్నారు. జిఒ ప్రకారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేంద్రం నిర్వహించాల్సి ఉండగా సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యకర్తలను ఉండమని అధికారులు చెప్పడం సమంజసం కాదని అన్నారు.

కె.కృష్ణవేణి, సిఐటియు జిల్లా కార్యదర్శి

26న వాహనాలకు ఎస్ఇబి వేలం

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లాలో ఎస్ఇబి ఆలమూరు స్టేషన్‌పరిధిలో సారా, నాన్ డ్యూటీ వేయిట్ లిక్కర్, డ్యూటీ వేయిట్ లిక్కర్ ఇతర నేరములలో పట్టుబడిన ఒక సైకిల్, వివిధ రకాల 10 ద్విచక్ర మోటార్ వాహనాలను ఆలమూరు ఎస్ఇబి స్టేషన్ వద్ద వేలం నిర్వహిస్తారని ఎస్ఇబి సిఐ సిహెచ్.అరుణమ్మ, ఎస్ఐ రాంబాబు సోమవారం తెలిపారు. వాహనాలు మొత్తం 11 వాటికి 26న ఆలమూరు ఎస్ఇబి నందు వేలం ప్రారంభిస్తామన్నారు. వేలంలో పాల్గొన దల్చిన వారు వారి ఆధార్ నకలు తీసికొని రావాలన్నారు. ధరావత్తు రూ.2,000 సొమ్మును జమచేసి వేలంలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. వేలంలో వాహనము దక్కిం చుకున్న వెంటనే మొత్తం సొమ్మును చెల్లించవలసి ఉంటుందన్నారు. వేలంలో వాహనం దక్కించు కొన్నవారు 18 శాతం జిఎస్‌టి సొమ్ము కూడా జమ చేయాలన్నారు. వివరాలకు మొబైల్ నంబర్లు 95338 75753, 91609 88844 సంప్రదించా లన్నారు.

లోకేష్‌కు అభినందనలు తెలిపిన ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజాశక్తి-మండపేట

యువ గళం పాదయాత్ర 1000 కి.మీ పూర్తయిన సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు కర్నూలు జిల్లాలోని ఆదోని నియోజకవర్గం పెద్ద తుంబలం గ్రామంలో సోమవారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై ఆయనతో చర్చించారు.

కార్టూ'నిజం'

నిర్మాణం పూర్తి ఎప్పుడని అడక్కండి..
కావాలంటే మళ్లీ శంకుస్థాపన చేస్తారు..!!

జెజెవి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాష్ట్ర జన విజ్ఞాన వేదిక, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, ముమ్మిడివరం ఎస్‌కెడిఆర్ మహిళా కళాశాల సంయుక్తంగా ఎయు పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థినులకు ఉచిత వేసవి కోచింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. సోమవారం కళాశాల డైరెక్టర్ గణే శుల బ్రహ్మానందం జిల్లా జెజెవి నాయకుల సమక్షంలో ప్రారం భించారు. ఈ క్యాంప్ జూన్ 8వ తేదీ వరకు కొనసాగుతుంది. దీనికి ప్రొఫెసర్ బి.రాంప్రసాద్, కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి ముఖ్య విషయ నిపుణులుగా వ్యవహరిస్తారు. ఈ కేంద్రంలో జువాలజీ, ఎంఎస్‌సి అక్వాకల్చర్ విషయాల్లో కోచింగ్ ఇస్తారు. డిగ్రీ ఫైనల్ పరీక్షలు రాసిన బాలికలు కోనసీమ జిల్లా వ్యాప్తంగా తమ పేర్లను ప్రొ.బి.రాంప్రసాద్ సెల్ నంబర్ 94936 38248ను సంప్రదించి నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం జెజెవి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యావరణ విభాగ కన్వీనర్ అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవం గురించి మాట్లాడారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞాన వేదిక శాఖ అధ్యక్షుడు జనిపల్లి. సత్య నారాయణ, జిల్లా కార్యదర్శి కెవి.రమణ, జిల్లా అకడమిక్, చెకుముకి కన్వీనర్ ఎన్ అబ్బులు, కొత్తపేట మండల జెజెవి అధ్యక్షుడు ఖాజామొహిద్దీన్, కళాశాల అధ్యాపకురాలు గౌరీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎపి పీజీ సెట్ శిక్షణ పోస్టర్ ఆవిష్కరణలో జెవివినాయకులు, విద్యార్థినులు

'విలసవిల్లి'లో అమృత్ సరోవర్ పనులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయతీ లో ఉపాధి హామీ అమృత సరోవర్ పథకంలో భాగంగా గానుగచెరువు అభివృద్ధికి రూ.9.91 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఉపాధి కూలీలతో పూడిక తీయించే ఈ పనులను సోమవారం సర్పంచ్ ఊర్మిళాదేవి ప్రారంభించారు. ఎంఎడిఒ కెఎస్.గౌరీ కుమారి, ఉపాధి ఎపిఒ వి.రాజామణి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, కోలా ఏసు, బీర నరసింహమూర్తి, బళ్ళ నాగ సతీష్, నందుల సత్య, కర్రా చిన్న, దాసరి శర్మ ఆశపు బుజ్జి గుమ్మడి నీలకంఠం, కారుపర్తి గిరిజాపతి, బళ్ల మరిడేశ్వర రావు కార్యదర్శి దాసరి కృష్ణాజీ పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

పోషకాహాంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని గుమ్మిలేరు ఎంపిటిసి సభ్యుడు యార్లగడ్డ రమేష్ చౌదరి అన్నారు. గుమ్మిలేరు ఎంపిపి పాఠశాల విద్యార్థులకు ఆయన తన సొంత నిధులతో సోమవారం పోషకాహారంతో భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాలకు మరో రెండు మూడు రోజుల్లో సెల వులు ఇవ్వనున్న నేపథ్యంలో విద్యార్థులకు భోజ నం ఏర్పాటుకు సంకల్పించినట్లు ఆయన తెలిపారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

ఖండ్రిగ శివారు గుబ్బల వారి పాలెం గ్రామానికి చెందిన బొక్కా శివకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితునికి శెట్టి బలిజి యువజన సంఘ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. శివకుమార్ మంచానికి పరిమితమయ్యాడు .కనీసం తన వైద్యానికి కావలసిన మందులు కనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న సంఘ సభ్యులు వైద్య చికిత్సకు సాయం అందించారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి, జాయింట్ సెక్రటరీ రాయుడు బాబీ, కడలి భీమా, మూషిని శ్రీరామ్, కూడిపూడి గణపతి, బొక్కా గణపతి,కముజు శ్రీనివాస్,గుబ్బల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం పెద్ద వంతెన ఆంజనేయస్వామి గుడి ఎదుట సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. అభయాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామానికి చెందిన చింతాపెద కాపు ప్రారంభించారు. వేసవి తీవ్రత దష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ చలివేంద్రాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


పంటకోత ప్రయోగం చేస్తున్న దృశ్యం

వెలగతోడులో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి-మండపేట

వెలగతోడులో రైతు పిల్లి లక్ష్మణరావు పొలంలో పంట కోత ప్రయోగం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అయిదు చదరపు మీటర్ల కొలతలతో ఎంటియు 3626 రకం 26.150 కేజీలు వచ్చిందని అధికారులు తెలిపారు. సుమారుగా 39 బస్తాల దిగుబడి వచ్చినట్లు ఎస్ఐ గాయత్రీ దేవి తెలిపారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.

అమలాపురం గ్రామ పాలనలో రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీగా సఖినేటిపల్లి నిలవడం సంతోషదాయకమని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో తొమ్మిది కేటగిరీల్లో ఎంపిక కాబడిన 13 ఉత్తమ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు కలెక్టర్ అందజేశారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో అయినవిల్లి మండలం పోతుకుర్రు, అల్లవరం మండలం గోడితిప్ప గ్రామాలకు, గ్రామ పంచాయతీ పరిపాలన కార్యక్రమాల్లో సఖి నేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక, ఆరోగ్యకర పంచాయతీగా రాయవరం మండలం సోమేశ్వరం, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీగా కె.గంగవరం మండలం బట్లపాలిక, సమృద్ధిగా నీరు అందించే అంశంలో కె.గంగవరం మండలం ఎండగండి నిలిచాయి. స్వయం సమృద్ధి సదుపాయాల అభివృద్ధి పంచాయతీగా మామిడికుదురు మండలం మామిడికుదురు, సామాజిక భద్రతా పంచాయతీలుగా ఐ.పోలవరం మండలం పాత ఇంజరం, ఆలమూరు మండలం బడుగు వానిలంక నిలిచాయి. మహిళల పట్ల సానుకూలతతో మెలిగే పంచాయతీలుగా ఆలమూరు మండలం నవాబుపేట అమలాపురం మండలం పేరూరు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు ఆధ్వర్యంలో అర్తమూరు, మారేడుబాక, వై.సీతానగరం, జెడ్. మేడపాడు, తాపేశ్వరం, ద్వారపూడి, వెలగతోడు, ఇప్పనపాడు పంచాయతీలకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు గొలుగూరి అన్నపూర్ణ, వరద చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరావు పాల్గొన్నారు. **ఆలమూరు** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఆధ్వర్యంలో ఆయా పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. బడుగువానిలంక, నవాబుపేట పంచాయతీలు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కించుకొన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో హిమాన్షు శుక్లా అవార్డులు కార్యక్రమంలో సర్పంచులు దూలం వెంకటలక్ష్మి, సూరంపూడి ముత్యాలమ్మ, కార్యదర్శులు యు.సుప్రియ, వై.అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు. గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు గ్రామంలోని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులందరిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, నిత్యవసర సరుకులను అందజేసి, అభినందించారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని పాణింగపల్లి గ్రామం మూడు అవార్డులు గెలుచకుందని ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్ తెలియజేశారు. గ్రామ సర్పంచ్ చీకట్ల సునీతను సన్మానించారు. గ్రామ కార్యదర్శి ఎస్.సీతారామయ, ఎంపిపి నాగమణి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురంరూరల్** కామనగరువు పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్,సర్పంచుల సమైఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి అధ్యక్షతన పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం సమద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామ పంచాయతీ గా సాకుర్రు గ్రామపంచాయతీ కి వచ్చిన అవార్డ్‌ను సర్పంచ్ గుత్తుల చిరంజీవ రావు, కార్యదర్శి రమా శైలజ అవార్డును అందుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు,అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ ప్రభుత్వం ప్రకటించిన అవార్డు పురస్కారాన్ని, సన్మానాన్ని తిరస్కరించారు. **రాజోలు** మండలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామ పంచాయతీలకు మండల పరిషత్ కార్యాలయంలోఎంపిపి కేతా శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి అవార్డుల అందజేశారు కార్యక్రమంలో రాజోలు, శివకోటి, కడలి, మెరక పాలెం, పొదలాడ, కాట్రేనిపాడు, పొన్నమండ గ్రామ సర్పంచ్ లు రేవు జ్యోతి, నక్కా రామారావు, చొప్పల గుణ, గిడుగు వెంకట నారాయణ ప్రసాద్, కడలి సత్యనారాయణ, అడబాల శ్రీనివాస్ రావు, కుక్కల బేబీ కుమారి,అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మండలంలో 18 పంచాయతీలకు గాను 11 పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా అవార్డు లను ప్రదానం చేసినట్లు ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మామిడికుదురు, పాశర్లపూడి, లూటుకుర్రు,నగరం, ఈదరాడ, గెద్దాడ, పెదపట్నం, మాకనపాలెం, పెదపట్నంలంక, పాశర్లపూడిలంక, కొమరాడ గ్రామాల సర్పంచ్‌లు కార్యదర్శులకు అవార్డులను ఎంపిపి కుసుమ వనజకుమారి అందజేశారు. **కాట్రేనికోన** ఎంపిపి కార్యాలయంలో ఎంపిడిఒ కె.కామేశ్వర రావు ఆధ్వర్యం కాట్రేనికోన, పెనుమల్ల, లక్ష్మి వాడ పంచాయతీల సర్పంచులకు పలు అవార్డులు దక్కాయి. సర్పంచ్లు గంటి వెంకట సుధాకర్, వంక ఏడుకొండలు, చొల్లంగి శ్రీలక్ష్మి లు ఎక్కువగా అవార్డులు అందుకున్నారు. **కొత్తపేట** మండల పరిషత్ ఆవరణలో గల గాంధీ గారి విగ్రహానికి ఎంపిపి మార్గన గంగాధర్ పూలమాలు వేసి నివాళులర్పించారు.

జిల్లా స్థాయి పురస్కారాలు అందుకున్న వారితో కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఆలమూరు మండలపరిషత్ కార్యాలయంలో అవార్డులు అందజేసిన దృశ్యం

అవార్డు అందుకుంటున్న అర్తమూరు గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ

మామిడికుదురు పంచాయతీకి అవార్డు అందిస్తున్న ఎంపిపి

మత్స్యకార నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

8న బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

ఉప్పాడ గ్రామంలో వచ్చే నెల 8వ తేదీన నిర్వహించ నున్న భారీ బహిరంగ సభను మత్స్య కారులు విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్ఏ వర్మ అధికార ప్రతినిధి వర్మ పిలుపునిచ్చారు. సోమవారం మత్స్యకార గ్రామాలు కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్, ఉప్పాడలో మత్స్యకార నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ మత్స్యకార సమస్యలు, కాలుష్య పరిశ్రమలపై మే 8న తారీకున ఉప్పాడ సెంటర్లో కాకినాడ, తుని, పిఠాపురం నియోజకవర్గాలు కలిసి భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తదితర నాయకులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందలేదని, బోట్స్, ఆయిల్ సబ్సిడీ కార్డులు, వలలు, రక్షణ పరికరాలు అందట్లేదని అని తెలిపారు. మత్స్యకార సమస్యల మీద చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యానంద రెడ్డి, సూరాడ నాగేశ్వరావు, బాదిన నాగేశ్వరావు, సూరాడ రాజు, తిక్కాడ తాతారావు, మత్స్యకార నాయకులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

టిడిపి శిక్షణ తరగతులలో వనమాడి కొండబాబు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణించాలంటే టిడిపి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమాడి కొండబాబు అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, లైట్ టైం స్ట్రాటజీ, సోషల్ మీడియా తదితర అంశాలపై కాకినాడ సిటీ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా సాయి దత్త, శివశంకర్, దినేష్ చంద్ర వ్యవహరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, గదులు సాయిబాబా, నరసింహదేవర విశ్వనాథం, తాజుద్దీన్, కలగా శివరాణి, బచ్చు శేఖర్, అమన్ జైన్, పైలా రామకష్ణ, ఎండీ ఖాన్, పి. శేషగిరిరావు, మేడిశెట్టి చిన్న, పాలిక నాని, దుర్గారావు, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు

ప్రజాశక్తి – కాకినాడ

సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఇద్దరు అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పిస్తూ కారుణ్య నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న దొరబాబు

అదుపు తప్పిన స్కూల్ బస్సు

- పిల్లలకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం ఆర్బి పట్నం నుంచి వాలు తిమ్మాపురం రహదారిలో వెడుతున్న భాష్యం స్కూల్ బస్ తోట చెరువు సమీపంలో సోమవారం అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ఆ సమయంలో బస్సులో సుమారు 15 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరూ తీవ్ర భయాందోళన కు గురై ఆహాకారాలు చేశారు. ఇది గమనించిన స్థానికులు, రహదారిలో వెళ్లేవారు వెంటనే స్పందించి పిల్లలను బస్సులో నుండి సురక్షితంగా కిందకు దింపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు మాత్రం స్వల్ప గాయాలయ్యాయి. వారికి స్థానిక ప్రభుత్వ సుపత్రిలో చికిత్స చేశారు. స్కూలు సమయం ముగిసిన తర్వాత విద్యార్థులను ఇంటికి తీసుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు స్థానిక ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయపడిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ వి సురేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

చంద్రబాబు పాలన మళ్లీ రావాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే చంద్రబాబు రావాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్య నారాయణ మూర్తి అన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేటలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాసంశెట్టి రాంబాబు, తోలం రామకృష్ణ, వాసంశెట్టి సతీష్, పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి – కాకినాడ

రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, కాకినాడ నగరంలోను అత్యధిక ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుక ఉన్నారని కాకినాడ నగర ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గడప గడపకు వైఎస్సార్, జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళుతున్నప్పుడు ప్రజల నుంచి ప్రభుత్వానికి అండగా వస్తున్న స్పందన చాలా సంతృప్తి ఇస్తోందన్నారు. ప్రజలకు ఎవరికైనా సంక్షేమ పథకాలు రాకపోతే అది వారి రికార్డు సమస్య అయి ఉండవచ్చని తెలిపారు. కాకినాడలో ఉన్న ప్రతి డివిజన్ లో తనతో పాటు ఇతర వైసిపి నాయకులు కలిసి ప్రతి ఇంటి గడప వెళ్లి, వాళ్ళ సమస్యలు వింటున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్టిక్కర్లు తమ గుమ్మాలకు అంటించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పట్టాలు ఇచ్చి, స్థలాలు ఇవ్వని లబ్ధిదారులకు త్వరలో అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే టిడ్కో ఇళ్ల అప్పగింత కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ మధ్య కొందరు నాయకులు సెల్ఫీ చాలెంజ్ లు చేస్తున్నారని, అటువంటి వారు ఓ సెల్ నెంబర్ ఇస్తే కాకినాడలో తాము చేస్తున్న అభివృద్ధి, తమ నాయకులు, కార్యకర్తలు ఫోటోలు వాట్సప్ చేస్తారని ఎంఎల్ఏ తెలిపారు. సమావేశంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర లక్ష్మీ ప్రసన్న, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ద్వారంపూడి

లేఅవుట్‌ను సందర్శించిన కమిషనర్

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్‌కుమార్ సోమవారం కొమరగిరి లేఅవుట్‌ను సందర్శించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ లబ్ధిదారులకు స్థలాలు కేటాయించిన అక్కడి లేఅవుట్‌లో జరుగుతున్న గృహనిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14,866 మంది లబ్ధిదారులకు ప్రస్తుతం 5,300 ఇళ్ళ గ్రౌండ్ అయ్యాయని, ఇంటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ పీడీ సుధాకర్ పట్నాయక్ కమిషనర్‌కు వివరించారు. లేఅవుట్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న గృహనిర్మాణ సామగ్రి నాణ్యత నిర్ధారణ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి ఇటుకల నాణ్యతను పరీక్షించారు. గృహనిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఈఈ సత్యనారాయణరెడ్డి, గృహనిర్మాణశాఖకు చెందిన ఏఈలు, వార్డ్ ఇన్స్‌పెక్టర్లు, పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సామగ్రి తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మహేష్‌కుమార్

వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ నిర్మాణం పూర్తిచేయాలి

వ్యర్థ జలాలను శుద్ధి చేసే సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఏటిమొగలో జరుగుతున్న ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎస్‌టిపి ద్వారా వ్యర్థ జలాలు శుద్ధి చేసే విధానాన్ని, ప్లాంట్ నిర్మాణ ప్రగతిని డిఈ మాధవి కమిషనర్‌కు వివరించారు. సుమారు 75 సెంట్ల విస్తీర్ణంలో 5 ఎం ఎల్ డి సామర్ధ్యంతో రూ.29 కోట్ల వ్యయంతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని, సుమారు ఆరు నెలల వ్యవధిలో ఇది పూర్తయ్యే అవకాశం ఉందని వివరించారు.అనంతరం రెవెన్యూ కాలనీలో తడిచెత్తను ప్రోసెసింగ్ చేసి ఆర్గానిక్ కంపోస్టు తయారు చేసే ప్రక్రియను, కరణంగారి జంక్షన్ ప్రాంతంలో పారిశుధ్య పనులను కూడా కమిషనర్ పర్యవేక్షించారు. ఆయన వెంటఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

ఎంసి చైర్మన్ శివన్నారాయణకు సన్మానం

ప్రజాశక్తి – తాళ్లరేవు

ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారి మండల పరిషత్‌కు వచ్చిన సందర్భంగా తాళ్లరేవు ఎంపిపి రాయుడు సునీత ఆధ్వర్యంలో శివన్నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం సందర్భంగా ర్యాలీలో పాల్గొని అనంతరం ప్రమాణ స్వీకార సభకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంఎల్‌సి పొన్నాడ సతీష్ కుమార్, ఎంపి చింతా అనూరాధ, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్, పుదుచ్చేరి ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, వైసిపిశ్రేణులకు శివన్నారాయణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్దన్ రావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, దూలిపూడి నాగేంద్రప్రసాద్, కోపనాతి నాగరాజు, ఎంపిడిఒ ఎం. అనుపమ, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవ మూర్తి, సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎంసి చైర్మన్ శివన్నారాయణను సత్కరిస్తున్న ఎంపిపి సునీత, జడ్‌పి మాజీ చైర్మన్ జనార్దన రావు తదితర నాయకులు

యానాం వార్తలు

టోర్నీ విజేత యానాం జట్టుకు ట్రోఫీలను అందజేస్తున్న నిర్వాహకులు

బ్యాడ్మింటన్ టోర్నీ విజేత యానాం జట్టు

ప్రజాశక్తి - యానాం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో నిర్వహించిన కిరణ్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నీలో యానాం జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 23 రాత్రి ఎస్ఆర్ఎంఎ ఆఫీసర్స్ క్లబ్ స్టేడియంలో నిర్వహించిన డబుల్స్ ఫైనల్లో బెస్ట్ ఆఫ్ త్రీలో ఎస్ఆర్ఎంఎ ఆఫీసర్స్ క్లబ్‌పై యానాం జట్టు విజయం సాధించిందని సోమవారం నిర్వాహకులు తెలిపారు. యానాం తరపున ఆడిన విజేతలుగా నిలిచిన పట్టా రామకృష్ణ, దునే మురళికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్వారంపూడి వీరభద్రారెడ్డి, హరీష్‌లు ట్రోఫీలను అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన తుని పట్టణానికి చెందిన క్రీడాకారులు జగన్, రామకృష్ణలకు బహుమతులు అందజేశారు.

తలాటం సురేష్‌కు జాతీయ ఉత్తమ సర్జన్ అవార్డు

ప్రజాశక్తి – కాకినాడ

అవార్డు అందుకుంటున్న సురేష్

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దుర్గ్ నగరంలో ఈనెల 22న జరిగిన 19వ ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ కనైన్ ప్రాక్టీస్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పశు సర్జరీ విభాగంలో కాకినాడకు చెందిన పశు వైద్యులు తలాటం సురేష్‌కు జాతీయస్థాయిలో ఉత్తమ సర్జన్‌గా కామధేను వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దక్షింకర్ నుంచి అవార్డు అందుకున్నారు. డాక్టర్ టివి సురేష్ కుమార్ కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం వెటర్నరీ డిస్పెన్సరీలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన 1998 తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయంలో బివి ఎస్‌సి అండ్ ఎఎంలో డిగ్రీ పొంది, 2000లో బెంగళూరు పశువైద్య కళాశాలలో సర్జరీ విభాగంలో డిగ్రీ పొందారు. డాక్టర్ తలాటం సురేష్‌కు జాతి స్థాయిలో ఈ అవార్డు రెండవది, గతంలో అమృతసర్ లో 2019లో జరిగిన పశు వైద్య సదస్సులో ఉత్తమ అవార్డు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ టీవీ సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

కుల మత సామరస్యం ముఖ్యం

ప్రజాశక్తి – కాకినాడరూరల్

కులమతాలకు అతీతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ మన లక్ష్యమైనందున మనందరి మధ్య ఐకమత్యం అవసరమని న్యాయవాది కె.శ్రీరామరాజు పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మానవ ఐకమత్య దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక హక్కులలో వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉన్నప్పటికీ ఇతర కుల మతస్తుల మనోభావాలను దెబ్బతీయకుండా, అందరిని సమానంగా చూడటం మనందరి బాధ్యత అని శ్రీరామరాజు తెలిపారు. కుల, మత, రాజకీయ విభేదాలు రెచ్చగొట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఫ్లెక్సీలకు, విగ్రహాల ధ్వంసం చేస్తూ కుల మతాలను అంటగట్టి వివాదాలకు రెచ్చగొడుతూ ఆందోళనలు చేస్తూ ట్రాఫిక్‌కు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తు న్నారన్నారు. సమాజంలో శాంతియుతంగా అందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు. అడబాల రత్న ప్రసాద్, వాకర్స్ పాల్గొన్నారు.

కోలుకుంటున్న విద్యార్థిని లక్ష్మి

ప్రజాశక్తి – కాకినాడ

పాఠశాల నుండి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి లక్ష్మి కోరమండల్ ఆసుపత్రి యాజమాన్యం అద్భుతమైన చికిత్సతో మరలా సంతోషంగా కోలుకుంటోంది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ వర్షిత పాఠశాల నుండి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాళ్లకు గాయాలయ్యాయి. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే స్కానింగ్‌ల అనంతరం ఆమె పైబులా ఖైండల్, టిబియల్ కాండిల్ దిగువ భాగంలో బహుళ పగుళ్లకు గురైందని వైద్యులు గుర్తించారు. వైద్యులు విరిగిన ఎముక భాగాలను శస్త్ర చికిత్స ద్వారా సిరిచేయాలని సూచించారు. అయితే లక్ష్మీ తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల కోరమండల్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎవి జోసఫ్, జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో శస్త్ర చికిత్స నిర్వహించారు. కోరమండల్ ఆసుపత్రిలో కొద్దిరోజుల్లోనే లక్ష్మి తన కాళ్లతో తిరిగి నడవడం కూర్చోవడం మోకాలు వంచడం మొదలుపెట్టింది. రెండు నెలల తర్వాత కూతురు పూర్తిగా కోలుకోవడంతో తమ బిడ్డను తిరిగి నడవగలిగేలా చేసిన కోరమండల్ ఆసుపత్రి సిబ్బందికి చిన్నారి లక్ష్మీ వర్షిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

'ఆదిత్య' విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి – గండేపల్లి

సూరంపాలెంలో గల ఆదిత్య ఫార్మసీ కళాశాల నందు ఫార్మసీ విద్యార్థుల కొరకు నిర్వహించిన ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ టూల్స్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్ అనే కార్యక్రమానికి అతిథులుగా ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ప్రిన్సిపాల్ డాక్టర్. డోలా సంజయ్ మరియు మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పులి దానయ్య పాల్గొని ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ టూల్స్ గురించి వాటి ఉపయోగముల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థిలు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్ మాట్లాడుచూ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంప్యూటరైజ్డ్ టూల్స్ కరోనా ఉధతంగా ఉన్న సమయములో ఏవిధముగ ఉపయోగపడ్డాయో వివరించారు.అనంతరం ముఖ్య అతిథులను దుశ్శాలువా జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి – జగ్గంపేట

జనసేన పార్టీకి చెందిన పలువురు టిడిపి లోకి చేరారని సోమవారం జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. మండలం జనసేన పార్టీ కార్యదర్శి బద్ది సురేష్, అతని అనుచరులు బద్ది రాము, బద్ది గిరిబాబు, ఆకుల ప్రసాద్, బద్ది శ్రీను, త్రిపుర శెట్టి వీరబాబు, కాకర నాగబాబు, పురం శెట్టి లక్ష్మి, గల్లా వెంకటలక్ష్మి, త్రిపురశెట్టి సోమరాజు, నక్కన రాణి, కర్రి వినయ్ తదితరులు టిడిపిలో చేరారు. జ్యోతుల నెహ్రూ వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సురేష్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని జె.కొత్తూరులో మరింత బలపరుస్తూ ముందుకు సాగుతానన్నారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న వికలాంగులు

వికలాంగుల చట్టం అమలుకు డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

వికలాంగుల చట్టం 2016 పటిష్టంగా అమలు చేయాలని జిల్లా వికలాంగుల ఉపాధ్యక్షులు ఎన్ శివశంకర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికలాంగుల సమస్యల పరిష్కారానికి అమలాపురంలోని స్పందనలో అధికారులకు వినతి పత్రం అందించారు. వివాహ ప్రోత్సాహక బహుమతిని రూ.5,0వేలకు పెంచి ఆన్లైన్ దరఖాస్తులను ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన వికలాంగులకు మోటారైజ్డ్, ఇతర ఉపకరణాలను చదువుతోసంబంధం లేకుండా తక్షణమే అందచేయాలని తదితరు డిమాండ్లతో కూడిన ఎంత పత్రం అందజేశారు.

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రము అందుకుంటున్న వర్మ

సుమన్‌వర్మకు ప్రశంసా పత్రం అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జంపన సుమన్ వర్మ కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రము లభించింది. ఈ నెల 22, 23 వ తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన 5వ లయన్స్ డిస్ట్రిక్ట్ 316బి కన్వెన్షన్ లో ఈ అవార్డు అందుకున్నారు.అమలాపురం లయన్స్ క్లబ్ ద్వారా చేసిన సర్వీసులకు ఈ పత్రం లభించింది.లయన్ డాక్టర్ గోకరకొండ నాగేంద్రరావు, 3వ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎండర్సీ లయన్ వి. విజయ్ కుమార్ రాజు జిల్లా గవర్నర్ లయన్ మోటూరి మంగతాయారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి -అంబాజీపేట

వాతావరణ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి కోతలు వాయిదా వేసుకోవాలని ఇంచార్జ్ ఎంపిడిఒ రత్నం రాజు వ్యవసాయ అధికారి సిహెచ్‌డి.విజయకుమార్ అన్నారు అకాల వర్షాల కారణంగా వరి కోతలు పూర్తయి రాసులపై ఉన్న ధాన్యాన్ని ఇరుసుమండ, ముక్కామల గ్రామాల్లో సోమవారం వారు పరిశీలించారు .మండల పరిధిలో 3024 ఎకరాలలో రబి సాగు చేయగా 220 ఎకరాల వరి కోతలు పూర్తి కాగా 48 ఎకరాల ధాన్యం రాశులుగా 151 టన్నులు ఉన్నాయన్నారు. వరి పనలు తడిసినట్లయితే ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే రంగు మారకుండా మొలక రాకుండా ఉంటుందని రైతులకు ఏఓ సూచించారు. **కపిలేశ్వరపురం** తుఫాను ప్రభావం పట్ల రైతులు వరి కోతలు రెండు రోజులు వాయిదా వేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

ముక్కామలలో ధాన్యం పరిశీలిస్తున్న ఎంపిడిఒ,ఎఒలు

మండలంలోని అకాల వర్షం కారణంగా దెబ్బతన్ని పంటలను, తడిచిన ధాన్యాన్ని తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ లు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు పలు సూచనలు సలహాలు వివరించారు.

హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీపై శిక్షణ

ప్రజాశక్తి -యంత్రాంగం

పలుచోట్ల హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీపై శిక్షణ సోమవారం నిర్వహించారు. వివరాలు ఇవి..

సామర్లకోటరూరల్ సామాజిక తనిఖీ ద్వారా బహుళ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నెల 19వ తేదీన విజయవాడలో 142 మంది మాస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు కూడా శిక్షణ ఇచ్చారని సామర్లకోట ఎంఇఒ వై శివరామ కృష్ణయ్య తెలిపారు. సామర్లకోట మండలం పనసపాడులో ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో మండల పరిధిలో హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీ అంశంపై ఒకరోజు శిక్షణ సోమవారం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ వరకూ వివిధ మండలాలలోఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పాఠశాలల్లో సిబ్బంది పనితీరు మెరుగు పడడమే కాకుండా, లోటుపాట్లు తెలియడంతో పాఠశాల అభివద్ధికి తోడ్పడుతుందన్నారు శిక్షణానంతరం పాఠశాలలో విద్యాకమిటీ సమక్షంలో సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో 75 మంది హెచ్‌ఎంలు పాల్గొనగా, రిసోర్సు పర్సన్ గా పి. శేఖర్ వ్యవహరించారు. **పెద్దాపురం** ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని ఎంఇఒ సిహెచ్ వి సత్యనారాయణ అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సోషల్ ఆడిట్ శిక్షణా తరగతులు నిర్వహించారు. సామాజిక తనిఖీలో పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సామాజిక, ఆరోగ్య భద్రత,భౌతిక భద్రత, నిధుల విడుదల, ఖర్చుల వివరాలు,ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, ప్రగతి, మధ్యాహ్న భోజనం, యూనిఫాం పాఠ్యపుస్తకాలు, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలన్నీ ఉంటాయన్నారు. ఈ శిక్షణా తరగతులను హెచ్ ఎంలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 79 మంది హెచ్‌ఎంలు పాల్గొన్న ఈ శిక్షణా తరగతులలో రిసోర్సు పర్సన్ ఎం.శివయ్య పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. **మండపేట** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ నాయుడు రామచంద్రరావు మాట్లాడుతూ మండలం లోని 68 పాఠశాలలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇచ్చామన్నారు. విద్యావ్యవస్థలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీలకు సామాజిక తనిఖీ యాప్‌పై శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంఇఒ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఒ పి.రాంబాబు, రిసోర్స్ పర్సన్స్ గోవిందరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

'మా నమ్మకం నువ్వే జగనన్న'కు విశేష స్పందన

ప్రజాశక్తి – సామర్లకోట

రాష్ట్రంలో మా నమ్మకం నువ్వే జగన్ మెగా సర్వేలో వైసిపి ప్రభుత్వానికి వచ్చిన స్పందన ఎంతో ఆనందదాయకంగా ఉందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు వెల్లడించారు. పట్టణ వైసిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం మెగా సర్వేపై రిపోర్టును మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ నెల 7న ప్రారంభించిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం ద్వారా 15 రోజులుగా రాష్ట్రంలో ఏడు లక్షల మంది ప్రజా సైనికులతో కుటుంబాలను కలిశామన్నారు. దానిలో గత నాలుగేళ్లలో వైసిపిపాలన, అమలు చేస్తున్న సంక్షేమ కార్య క్రమాల పైనా, గత ప్రభుత్వం వైఫల్యాలు, హామీలు అమలు చేయకపోవడం పై ప్రజలకు అవగాహన కల్పించి సర్వే చేపట్టినట్టు తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో పరిశీలిస్తే 94 వేల గడపలు ఉండగా ఇప్పటివరకు 82 వేల గడపలను తమ సైనికులు సంద ర్శించి వారి అబి ప్రాయాలను తెలుసుకున్నారన్నారు. సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

SANDHYA INSTITUTE OF
PHYSIOTHERAPY & REHABILITATION
(A Unit of SIMS Group of Institutions, Guntur.)
R.R. Road, KAKINADA-533 001, Ph: 98495 03803, 97039 84444
ADMISSION NOTIFICATION (2022-23)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 915/2021

Between:
పసల సూర్యకుమారి -వాది
AND
పెంటపాటి రాంబాబు -ప్రతివాది

ప్రతివాది: పెంటపాటి రాంబాబు, S/o. సూర్యరావు, హిందువు, వయస్సు 48 సంౖలు, R/o. D.No. 2-113, కె.గంగవరం, రామచంద్రపురం మండలం, తూౖగోౖజిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసులు కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై నంబరు దావాలో మీ హాజరు నిమిత్తం ది. 01-5-2023వ తేదీన వాయిదా కలదు. కావున ఈ వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10 గంౖ 30 నిౖలకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోగలరు. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఐ.వి.రమణమూర్తి, అడ్వకేట్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-4-23 సెల్: 9963353412

నాట్కో ఫార్మా షేర్ సర్టిఫికెట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేటకు చెందిన అప్పన రాజేంద్రప్రసాద్, S/o. నాగేశ్వరరావు నాట్కో ఫార్మా షేర్ సర్టిఫికెట్ పడిపోయినది. పోలియో నెం. 036915 (100 Shares) ది. 27-03-2023వ తేదీన అంబాజీపేట షాపుకు వెళ్ళుచుండగా నా ఫార్మా షేర్ సర్టిఫికెట్ మార్గమధ్యంలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అప్పన రాజేంద్రప్రసాద్
S/o. నాగేశ్వరరావు, అంబాజీపేట,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9440103651

దస్తావేజులు పోయినవి

పూర్వం తూౖగోౖజిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, శాంతి నగర్, గెజిటెడ్ ఆఫీసర్సు కాలనీ, భాష్యం స్కూలు దగ్గర, డోరు నెం. 3-16సి-53 రు కాపురస్తులు **రావిపల్లి సత్యదేవ ప్రసాదరావు అనే ప్రసాదరావు గారి భార్య రావిపల్లి ఉషారాణి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తి అనగా ఖాళీ స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ డాబా ఇల్లుకు సంబంధించి ది. 30-6-1997వ తేదీన రావిపల్లి రంగారావు మరియు రావిపల్లి సుభద్రమ్మ గార్లు కొనుగోలు చేసిన **(1) దస్తావేజు నెం. 5883/1997 (SRO, కాకినాడ) మరియు (2) దస్తావేజు 5884/1997 (SRO, కాకినాడ)** గల లింకు దస్తావేజులను జిరాక్స్ నిమిత్తం ది. 12-4-2023వ తేదీన మా ఇంటి నుండి సినిమా రోడ్డులో గల కాకినాడ మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదురు వీధిలో గల జయ రెసిడెన్సీ దగ్గరలో గల జిరాక్స్ షాపుకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

రావిపల్లి ఉషారాణి
W/o. రావిపల్లి సత్యదేవ ప్రసాదరావు అనే ప్రసాదరావు,
డోర్ నెం. 3-16సి-53రు, శాంతినగర్,
గెజిటెడ్ ఆఫీసర్సు కాలనీ, కాకినాడ అర్బన్ మండలం,
కాకినాడ జిల్లా, సెల్: 9032026515